# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం 18.02.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## గెలుపు జోరు సాగనీ..

### నేడు భారత్, నెదర్లాండ్స్ పోరు

**అహ్మదాబాద్:** ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను ఒడిసిపట్టుకోవాలన్న పట్టుదలతో ఉన్న టీమ్‌ఇండియా గ్రూపు దశలో ఆఖరి పోరుకు సిద్ధమైంది. బుధవారం నెదర్లాండ్స్‌తో భారత్ తలపడనుంది. అమెరికా, నమీబియా, పాకిస్థాన్‌పై వరుస విజయాలతో మంచి దూకుడు మీదున్న సూర్యకుమార్‌యాదవ్ సేన ఇప్పటికే సూపర్-8 బెర్తు దక్కించుకుని కప్ వేటలో మరో అడుగు వేసింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అంతగా అనుభవం లేని నెదర్లాండ్స్‌ను ఓడించి కీలకమైన సూపర్-8కు ముందు ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసుకోవాలని చూస్తున్నది. అయితే గత మూడు మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా బ్యాటర్లు స్పిన్నర్లను ఎదుర్కొవడంలో ఒకింత ఇబ్బందులు పడ్డారు.

## నవ్విపోదురుగాక మనకేంటి?

# తిట్టుకుందాం...రా



“ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత” అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మాట్లాడిన రేవంత్ రెడ్డికి మంగళవారం కేసీఆర్ జన్మదినోత్సవ సందర్భంగా అదే భాషలో కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.



## నీది అరెయ్ భాష..
## నాది సన్నాసి విమర్శ

3లో..

- ఎవనికి రా..జాతిపిత అనే రేవంత్ విమర్శలకు అరె సన్నాసి అంటూ కేటీఆర్ నోటికి పదును
- నేతల అరెయ్ భాషకు కొన్ని మీడియాల హైప్
- ఏపీ రాజకీయం బాటలో తెలంగాణ పాలిట్రిక్స్

## హద్దులు దాటుతున్న మాటలు

## అన్ని జోన్లలో పర్యటిస్తా..

### రోడ్లు శుభ్రంగా లేకపోతే సస్పెండ్ చేస్తా

### .. సీఎం రేవంత్ వార్నింగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** పురపాలక శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు సీఎం. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్య మంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్



ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు.

## హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్, ఫార్మా హబ్‌గా మార్చడమే లక్ష్యం

### మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** బయో ఆసియా 2026 సదస్సులో పారిశ్రామికవేత్తలు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. టెక్నాలజీ ద్వారా బౌగోళిక, ఆర్థిక, రాజకీయ మార్పులకు అనుగుణంగా సదస్సు విజన్‌ను రూపొందించారన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలు.. ఏఐ టెక్నాలజీని వినియోగించుకుని ముందుకు వెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. హెల్త్ కేర్ సేవలను ప్రజలకు అందుబాటులో, అఫర్డబుల్‌గా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాలన్నదే తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాలసీ టార్గెట్ అని అన్నారు. రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. కొందరు పెట్టుబడులు రాకుండా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రెండు దశాబ్దాలుగా తెలంగాణలో సేవలు అందిస్తున్న నో వార్టిస్ కంపెనీని ముఖ్యమంత్రి అభినందించారన్నారు. మార్పులకు అనుగుణంగా లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగంలో అత్యా ధునిక టెక్నాలజీని ఉపయోగించుకుం టామని తెలిపారు. హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్, ఫార్మా హబ్‌గా మార్చడమే లక్ష్య మని పేర్కొన్నారు. జినోమ్ వ్యాలీ ఫేజ్ 4ను 100 ఎకరాలతో విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. అత్యాధునిక మౌలిక వసతులతో జీనోమ్ వ్యాలీ ఫేజ్ 4 ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. 2035 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో 25 బిలియన్ డాలర్ల




పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఉత్పత్తి మాత్రమే కాకుండా కొత్త ఔషధాల పరిశోధన కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతోందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### కోర్టు ధిక్కరణపై

## హైకోర్టు ఆగ్రహం..

### కలెక్టర్‌కు 6 నెలల జైలు శిక్ష..!



కోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు జైలు శిక్ష పడింది. ఉద్దేశపూర్వకంగా కోర్టు ధిక్కరణకు పాల్పడినందున ఆయనకు హైకోర్టు 6 నెలల జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధించింది. మంగళవారం విచారణ అనంతరం కలెక్టర్‌కు జైలు శిక్ష విధిస్తున్నట్టు హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. అప్పీలు సుకోవడానికి కలెక్టర్‌కు 4 వారాల గడువు ఇచ్చింది. బోనాల్ గ్రామవాసి లక్ష్మి వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టింది. భూ వివాదంలో కోర్టు ఆదేశాలను కలెక్టర్ పట్టించుకోలేదని ఆమె పిటిషన్ వేసింది. లక్ష్మి పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. కలెక్టర్ రాహుల్ రాజ్ తీరును తప్పుపట్టింది. కోర్టు ఆదేశాను ధిక్కరించినందుకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా వేసింది. అప్పీల్‌కు నాలుగు వారాల గడువు ఇచ్చిన హైకోర్టు.. తీర్పు అమలను నాలుగు వారాలు వాయిదా వేస్తున్నట్టు చెప్పింది.

### ఏప్రిల్‌లో ఐదు రాష్ట్రాల

## అసెంబ్లీ ఎన్నికలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** దేశంలో శాసనసభ పదవీ కాలం ముగియనున్న మరికొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను మార్చి మధ్యలో ప్రకటించనున్నట్టు ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం తెలిపారు. ఏప్రిల్‌లో ఎన్నికలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ ఐదు అసెంబ్లీల పదవీ కాలం మే, జూన్‌తో ముగుస్తున్నది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం అధికారులు పర్యటించి ఎన్నికల సంసిద్ధతను అంచనా వేశారు. ప్రస్తుతం ఒక బృందం అస్సాంలో పర్యటిస్తున్నది.

## త్వరలో జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా!

### కేంద్ర మంత్రి మేఘ్వాల్

**శ్రీనగర్, ఫిబ్రవరి 17:** జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించటంపై కేంద్రం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర న్యాయమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు. శ్రీనగర్‌లోని ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాష్ట్ర హోదా పునరుద్ధరణ అనేది చాలా సున్నితమైన అంశమని, దీనిపై త్వరలో ఓ నిర్ణయం వెలువడుతుందని ఆయన అన్నారు. ఈ అంశంపై మంత్రి అమిత్ షా ఇప్పటికే లోక్‌సభలో స్పష్టమైన హామీ ఇచ్చారని, సరైన ప్రకియతో దీనిని చేపడతామని చెప్పారని మేఘ్వాల్ అన్నారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలపై సీఎం ఒమర్ అబ్దులా స్పందిస్తూ, రాష్ట్ర హోదాపై ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం నిరంతరం కేంద్రంతో టచ్‌లో ఉన్నదని, అయితే ఈ ప్రక్రియపై అనుకున్న దాని కన్నా ఎక్కువ సమయం పట్టిందని ఆ



యన అన్నారు.

# కార్యకర్త కూతురు పెళ్లికి ఆర్థిక అండ

**సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సంతోష వెంకటేష్ సహాయం**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి :**



సిద్దిపేట జిల్లాలోని వర్గల్ మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ కార్యకర్త కోటూరి జానయ్య కుటుంబానికి సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సంతోష వెంకటేష్ ఆర్థిక సహాయం అందించారు. జానయ్య రెండవ కుమార్తె వివాహం ఈ నెల 22వ తేదీ ఆదివారం జరగనున్న సందర్భంగా రూ.60 వేల నగదును అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. జానయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇప్పటికే పెద్ద కుమార్తె వివాహం జరగగా, రెండవ కుమార్తె పెళ్లి ఏర్పాట్లలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న సంతోష్ వెంకటేష్ స్వచ్ఛందంగా సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష వెంకటేష్ మాట్లాడుతూ... కార్యకర్తల సంక్షేమం పట్ల తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, అవసర సమయంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీనాజీపేట మాజీ సర్పంచ్ సత్యం యాదవ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెంటగౌడ్, కుమార్ యాదవ్, ఆంజనేయులు, భాస్కర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, సురేష్, ప్రభాకర్, మధు, సంజీవ్, నాగరాజ్,చక్రధర్ పాల్గొన్నారు.

## కాటారంలో నూతన కూరగాయల మార్కెట్ పనులకు శ్రీకారం



**వాస్తవం:కాటారం**

కాటారం గ్రామంలో నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను సర్పంచ్ పంథకాని సడవలి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా కూరగాయలు కొనుగోలు చేసేలా ఈ నూతన మార్కెట్ నిర్మాణం చేపట్టాము. మార్కెట్ పూర్తయితే వ్యాపారులు,ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కొండా రాజమల్లు, కొండపర్తి జ్యోతి రవి, మంత్రి తిరుమల సునీల్, కొండా శ్రీరామ్,కాంట్రాక్టర్ మోత్కూరి రవి పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వాస్తవం : చందుర్తి :** చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసే స్వీట్లు పంపిణీ చేశారు. టపాసులు కాల్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించిన కెసిఆర్, బిఆర్ ఎస్ పార్టీ పై నినాదాలు చేశారు. తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎప్పుడు లేని విధంగా సంక్షేమ పథకాలు, సాగునీరు, త్రాగునీరు, రైతు బంధు పథకాలను రూపొందించి అమల్లోకి తీసుకువచ్చారని, కెసిఆర్ మళ్లీ ముఖ్య మంత్రి అయ్యేలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, నాయకులు చిలుక పెంటయ్య, తిప్పని శ్రీనివాస్, బైరగోని రమేష్, దుమ్మ అంజయ్య, పోతరాజు నగేష్, ఈర్ల పల్లి రాజు, బత్తుల కమలాకర్, లక్ష్మణ్ రావు, కమలాకర్ రావు, దప్పుల అశోక్, లక్ష్మీనారాయణ, మధు, తిరుపతిరావు, మల్ల య్య, రవీందర్ రెడ్డి, బాల్ రెడ్డి పాల్గొన్నారు.




# కళ్యాణం...కమనీయం

**కన్నుల విందుగా ఉమామహేశ్వరుల దివ్య వివాహం**

**తిలకించి పులకించిన భక్తజనం**

**శివనామ స్మరణతో మార్మోగిన అంగడికిష్టాపూర్**

**మర్కుక్:వాస్తవం :**

మండల పరిధిలోని అంగడి కిష్టాపూర్ గ్రామంలో మంగళవారం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ ఉమామహేశ్వరుల దివ్య కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించగా, ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి. మామిడి తోరణాలు, పూలతో అలంకరించిన పందిరులు, మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, సన్నాయి రాగాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.ఆలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికలో ముత్యాల పందిరి కింద ఉమామహేశ్వరుల వివాహం కన్నుల పండుగగా జరిగింది. ముక్కోటి దేవతలు, పంచభూతాల సాక్షిగా ఆలయ ధర్మకర్త గుండంబట్ల వెంకట నరసింహ శర్మ, సహాయకులు తంబళ్ల వీరేశం వేదమంత్రోచ్చారణల నడుమ ఉదయం 11.30 గంటలకు బ్రహ్మోత్సవాల నిర్వాహకుల ఆధ్వర్యంలో కల్యాణ క్రతువు నిర్వహించారు. "హర హర మహాదేవ" నినాదాలతో గ్రామం అంతా మార్మోగింది.అంతకుముందు ఆలయ పూజారులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయం నుంచి కళ్యాణ మండపానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు బాజా భజంత్రీల మధ్య ఘనంగా ఊరేగింపుగా తీసుకొచ్చి ఆది దంపతులకు సమర్పించారు. ఆ క్షణాన్ని దర్శించుకున్న భక్తులు పులకించిపోతూ మొక్కులు తీర్చుకున్నారు.స్వామివారి కళ్యాణం సందర్భంగా గ్రామానికి చెందిన రేణిగుంట భాస్కర్ కుమారుడు స్వాతి రఘునందన్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి, ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, బ్రహ్మోత్సవాల నిర్వాహకులు, ఉమామహేశ్వర ట్రస్ట్ సభ్యులు ఏర్పాట్లు చేశారు.కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మెదక్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు జెడ్పిటిసి రామచంద్రం, ఎంపీపీ పాండు గౌడ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణా కర్ రెడ్డి, ఎంపీటీసీ నరేందర్, తదితరులు హాజరై దివ్య కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు దుద్దెడ నర్సింలు, మహేందర్ రెడ్డి, కుమ్మరి లక్ష్మయ్య, లింగని రాములు, గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, యాదవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మన్నే ఆంజనేయులు, చారి, వెంకటేష్, గ్రామ యువకులు , స్టార్ యూత్ సభ్యులు, ఉమామహేశ్వర ట్రస్ట్ సభ్యులు, బ్రహ్మోత్సవాల నిర్వాహకులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ దివ్య కల్యాణం అంగడికిష్టాపూర్ గ్రామానికి ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపగా, "ఉమామహేశ్వరుల ఆశీస్సులతో గ్రామానికి శాంతి, సుభిక్షాలు కలగాలి" అంటూ భక్తులు శివ నామం చేశారు.





# ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**పాములపర్తి రామాలయంలో బీఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు**

**గ్రామానికి వైకుంఠ రథం అందజేత**

**మార్కుక్ : వాస్తవం :**




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి నేతృత్వం వహించిన తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని పాములపర్తి గ్రా మం మంగళవారం గులాబీ వర్ణంలో కళకళలాడింది. భక్తి వాతావరణంలో స్థానిక రామాలయంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని ప్రార్థించారు. కేసీఆర్ చిత్రపటానికి పుష్పార్చనలు చేశారు. అనంతరం మాజీ జెడ్పిటిసి రామచంద్రం, ఎంపీపీ పాండు గౌడ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, వంటేరు ప్రతాపరెడ్డి తదితరులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ సాధనలో కేసీఆర్ పోరాటస్ఫూర్తి చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఆత్మవిశ్వాసం నూరిపోసిన నాయకుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక వసతుల విస్తరణలో ఆయన చూపిన దూరదృష్టి తెలంగాణకు దిక్సూచిగా నిలిచిందని తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో తయారుచేసిన వైకుంఠ రథం, కూల్ బాక్స్‌ను గ్రామపంచాయతీకి అందజేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ రథం సేవలు అందిస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవాని బాలకిషన్, ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్, వార్డు సభ్యులు మ్యాకల శ్రీను, రాజు, గ్రామ అధ్యక్షుడు మహేష్, నాయకులు నరేందర్ రెడ్డి, రాజేశం, కిష్టా గౌడ్, మురళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడులు

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్**



**వాస్తవం : ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్ ఆధ్వర్యంలో, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ హాజరయ్యారు పార్టీ నాయకులు కార్యకర్తలు కుల సంఘాలు కాలనీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేశారు. మున్సిపల్ కార్మికులకు బట్టలు పండ్లు ప్రజలకు మిఠాయిలు పంచుతూ, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## నవ్విపోదురుగాక మనకేంటి?

# తిట్టుకుందాం...రా

**"ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత" అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మాట్లాడిన రేవంత్ రెడ్డికి మంగళవారం కేసీఆర్ జన్మదినోత్సవ సందర్భంగా అదే భాషలో కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.**





**నీది అరెయ్ భాష..**

**నాది సన్నాసి విమర్శ**

- ఎవనికి రా..జాతిపిత అనే రేవంత్ విమర్శలకు అరె సన్నాసి అంటూ కేటీఆర్ నోటికి పదును
- నేతల అరెయ్ భాషకు కొన్ని మీడియాల హైప్
- ఏపీ రాజకీయం బాటలో తెలంగాణ పాలిట్రిక్స్



**కె.ఆర్ ఉన్నమాట**

## హద్దులు దాటుతున్న మాటలు

"ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత" అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మాట్లాడిన రేవంత్ రెడ్డికి మంగళవారం కేసీఆర్ జన్మదినోత్సవ సందర్భంగా అదే భాషలో కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. "ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత?" అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ఫైటర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అంటూ కేటీఆర్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపైన విరుచుకుపడ్డారు. ఇలా ఓ సీఎంని పట్టుకుని అరెయ్.. ఒరేయ్..సన్నాసి.. శునకం అంటూ కేటీఆర్ మాట్లాడిన భాష పూర్తిగా అభ్యంతరకరం. గతంలో కూడా కేటీఆర్ తన నోటికి పలుమార్లు పదునుపెట్టడం తెల్సిందే. అయితే గడిచిన ఎన్నికల్లో ఇలాంటి మాటతీరు..కేటీఆర్ అహంకార వైఖరితోనే కారు పల్టీకొట్టిందనే విషయాన్ని మరువరాదు. కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో తన ప్రసంగాల్లో హద్దులు మీరి భాషను ఉపయోగించేవారు. ఆ విమర్శలు సత్ఫలితాలు ఇవ్వడం కన్నా నష్టాన్ని తెచ్చిపెట్టిన విషయాన్ని కేటీఆర్ గుర్తించి రానురాను తనలో రాజకీయ పరిపక్వత పెంచుకుంటూ వచ్చారు. గడిచిన ఎన్నికల్లో జరిగిన నష్టాన్ని కేటీఆర్ గుర్తెరిగి తన మాటల తీరును,తన వ్యవహారశైలిని మార్చుకుంటూ ఆకాశం నుంచి దిగి కోటరీలు..భజనపరుల భజనల నుంచి బయటపడి క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేస్తూ ప్రజలకు,కార్యకర్తలకు దగ్గర అవుతున్నట్లుగా కన్పించింది. అయితే అదంతా వట్టిదేనని నేడు తేలిపోయింది. ఎవరికి రా..నువ్వు జాతిపితవు అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌తోపాటు ప్రభుత్వానికి తీరని డ్యామేజ్ చేసిన విషయం తెల్సిందే. రేవంత్ మాట్లాడిన తీరుపైన తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే తెలంగాణ సీఎం రేవంత్ మైకు ముందట ఉంటే సీఎం అనే విషయాన్ని మరచి ప్రతిపక్ష నేతగా మారిపోతుంటారనే విమర్శ ఉంది. తన రాజకీయ ఎదుగుదల తన నోటితోనే ముడిపడి ఉందని రేవంత్ రెడ్డి బలంగా నమ్ముతున్నట్లు ఉంది. ఎన్ని విమర్శలు వచ్చినా ఆయన వెనక్కి తగ్గడం లేదు. అదే భాష, అవే అదుపులేని విమర్శలు. దీంతో ఆయన తన ప్రతిష్టనే కాదు సీఎం కుర్చీ హోదానే దిగజార్చుతున్నారనే ఆరోపణలు స్వంత పార్టీ నుంచే బలంగా ఉన్నాయి. ఎవరెన్ని విధాలుగా అనుకున్నా రేవంత్ మాత్రం కేసీఆర్ విషయంలో అదే భాషను వాడుతుండటం దురదృష్టకరం. కేసీఆర్‌పైన విమర్శలు చేసే క్రమంలో విద్వేషపూరితమే ఉంది తప్ప ప్రజలు హర్షించేలా రేవంత్ వ్యాఖ్యలు ఉండటంలేదన్నది నూటికి నూరుశాతం నిజం. ఇదిలా ఉంటే కేటీఆర్ మళ్ళీ మంగళవారం తన నోటికి పదును పెట్టడం గమనార్హం. ఓ రాష్ట్ర సీఎంని పట్టుకుని సన్నాసి.. అరెయ్..ఒరేయ్..నీ బతుకు..శునకం అంటూ పూర్తిగా దిగజారిన భాషను ఉపయోగించడం దారుణం. ఇలాంటి వ్యవహారంతో అటు సీఎం రేవంత్ రెడ్డి ఇటు కేటీఆర్ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో అర్థం కావడం లేదు. బాధ్యత కల నేతల నోటి నుంచి వచ్చే ప్రతీ మాట సమాజంపై ప్రభావం చూపుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి మాటలు.. విమర్శలు..బూతులతో అక్కడ రాజకీయం పూర్తిగా దిగజారింది. ఇప్పుడు తెలంగాణలో కూడా ఇలాంటి రాజకీయాన్నే బాధ్యత కల నేతలు ఎన్నుకోవడం సిగ్గుచేటు. విమర్శలు చేయడం అంటే బూతులు తిట్టడం కాదనే సత్యాన్ని నేతలు గమనంలోకి తీసుకోవడం లేదు. ఇది ఇలా ఉంటే ఈ నేతలు ఉపయోగించిన బూతులను కొన్ని అగ్రశ్రేణి పత్రికలు యథాతథంగా తాటికాయంత శీర్షికలతో ప్రచురిస్తుండం ఇంకో దగుల్బాజీ వ్యవహారం. కనీసం నేతల బూతు పర్వాన్ని ఎడిట్ చేయకుండా..దొంగ అంటే దొంగ..లుచ్చా అంటే లుచ్చా అనే హెడ్డింగులతో సమాజాన్ని భ్రష్టుపట్టించే కార్యక్రమాన్ని కొన్ని మీడియాలు చేస్తున్నాయి. దురదృష్టవశాత్తు ఇలాంటి దగుల్బాజీ మీడియాలకే అక్రిడేషన్లు..కోట్లాది రూపాయల ప్రకటనలు ఇస్తూ రాజకీయ పార్టీలు పెంచిపోస్తున్నాయి. అందుకే ఈ జాడ్యం రోజురోజుకు ముదురుతోంది. ఇలా బూతుల పర్వాన్నే రాజకీయ ఎదుగుదలకు మార్గం అనుకునే నేతలను, అలాంటి రాజకీయ నేతలకు కొమ్ముకాస్తూ అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్న మీడియాలను పాతరేస్తేనే సమాజానికి మేలు. ఇటీవల కోవా బన్ విషయంలో ఓ చిరు వ్యాపారిని ఓ యూట్యూబ్ మీడియా ఎలా వేధించిందో చూశాం. సదరు మీడియా వ్యవహారశైలిపై ప్రజల్లో ఎలా తిరుగుబాటు వచ్చిందో చూశాం. ఇప్పుడు కూడా ఇలాంటి మురికి భాషను ఉపయోగిస్తున్న నేతలు..ఆ మురికి భాషను యథాతథంగా ప్రచురిస్తున్న మీడియాలను కూడా ప్రజలు తిరస్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రజలంతా ఆలోచించాల్సిన సమయం ఇదే..

.....................

**మానసాని కృష్ణారెడ్డి**
**9618616110**

# ఘనంగా టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు



వాస్తవం : ఆందోల్

టిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ జాతి పిత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కెసిఅర్ జన్మదిన వేడుకలు మంగళవారం జోగిపేట పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . అందోల్ జోగిపేట మున్సిపల్ ప్రజల పక్షాన శ్రీ కెసిఅర్ సారు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేస్తూ భారీ కేక్ కట్ చేసి ఒక్కరికీ ఒక్కరు కేక్ తినిపించుకొని అందరికీ పంచి పెట్టారు. ఈ వేడుకలో బి ఆర్ ఎస్ నాయకులు రామగౌడ్,చాపల వెంకటేశం, సార శ్రీధర్, శంకరయ్య , నాగ రత్నం గౌడ్, ఖాజా పాషా, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, ఆకుల శంకర్, దాసరి దుర్గేశ్, కరుణాకర్, సటికే రాజు మొగులయ్య, పెండ గోపాల్, లక్ష్మణ్, సంజీవ్ కుమార్, పరిపూర్ణం, ఇమ్రాన్ ఖాన్ , పుర్ర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తితో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### మర్రిమడ్ల ఈఎంఆర్ఎస్ పరిశీలన





వాస్తవం : కోనరావుపేట

ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవి ఉన్నత స్థానాలకు ఎదిగి తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి మ్యాథ్స్ పరీక్షలు కొనసాగుతుండగా,జిల్లా ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ పరిశీలించారు. స్కిల్ ఇండియా లో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద విద్యాలయంలో రిటైల్ ల్యాబ్ లో విద్యార్థులు శిక్షణ పొందుతుండగా, జిల్లా ఇంచార్జి కలెక్టర్ వారితో మాట్లాడారు. వ్యాపారంలో మెలకువలు, వివిధ అంశాల్లో విద్యార్థులు పొందిన అనుభవాన్ని వివరించారు. అనంతరం 9వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. అన్ని సబ్జెక్టులకు సంబందించిన సెలబస్ పూర్తి అయిందా? అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల పాఠాలు మరోసారి చదివి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ తరగతిలోని అంశాలు పై తరగతుల్లో ఇంకా వివరంగా ఉంటాయని తెలిపారు. ఇప్పుడే ప్రతి సబ్జెక్టు, పాఠాలపై మంచి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ విద్యాలయంలో చదివేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తులు, ఆర్మీ, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.

#### మధ్యాహ్న భోజనం తయారీ పరిశీలన

విద్యాలయంలో మధ్యాహ్న భోజనం తయారీని జిల్లా ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం సిద్ధం చేసిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కోడి గుడ్లు, బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర పదార్థాల నాణ్యతా, గడువు తేదీని పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూం నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, పీఆర్, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేకపై దాడిని ఖండిస్తున్నాం

### మంచిర్యాల జిల్లా అధ్యక్షులు

### మాదిగ హక్కుల దండోరా కడారి



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

మంత్రి వివేక్ కాన్యాయపై బి ఆర్ ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తున్నాం మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు కడారి రమేష్ మాదిగ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఎక్స్ -అపిషియో ఓటును వినియోగిం చడానికి వెళ్తున్న రాష్ట్ర మంత్రి చెన్నూర్ శాసన సభ్యులు వివేక్ వెంకట స్వామి ప్రయాణిస్తున్న కాన్వాయ్ మీద బి ఆర్ ఎస్ నాయకులు దాడి చేయడం సరికాదని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాదిగ హక్కుల దండోరా మంచిర్యాల జిల్లా కమిటి తరపున ఖండిస్తునాం దాడులు సరైన సంస్కృతి కాదని, దాడులు చేసిన వ్యక్తులతో పాటు అందుకు ప్రోత్సహించిన వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్చలు తీసుకోవాలని కోరుతున్నాం..దాడులు,దౌర్జన్యాలను తెలంగాణ గడ్డ సహించరాని రాజకీయ శ్రేణులు గమనించాలన్నారు.

## మహాశివరాత్రి జాతర విజయవంతం

### రాజన్న ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవికి ఘన సన్మానం



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. జాతరకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ని మంగళవారం ఆలయ ఉద్యోగులు కండువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్ రమాదేవి మాట్లాడుతూ..మహాశి వరాత్రి జాతరను విజయవంతం చేయడంలో సహక రించిన జాతర చైర్పర్సన్,జిల్లా ఇంఛార్జి గరిమ అగర్వాల్ కి,జిల్లా ఎస్పీ మహేష్ బి గితేకి, అలాగే వివిధ శాఖల అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ఉద్యోగులతో పాటు ప్రత్యేకంగా ఔట్ సోర్సింగ్, హౌస్కీపింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది, అందరు సమన్వయంతో పనిచేసి జాతర విజయవంతానికి తోడ్పడ్డారని అభినందించారు.

## కెసిఆర్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ



వాస్తవం : దౌల్తాబాద్

మండల పరిధిలోనీ దొమ్మాట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్,గ్రామ సర్పంచ్ దేవిగారి అంజయ్య ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్స్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఎన్నో ఉద్యమాలు చేసి రాష్టాన్ని సాధించి పదేళ్ళు ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధి దేశానికి సూచికగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సల్ల స్వామి,రాజు, శేఖర్, ప్రశాంత్, సురేష్,విజయ్ పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల రికార్డుల పరిశీలన



**వాస్తవం: చందుర్తి:**చందుర్తి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం అంతర్గత ఇంటర్నల్ మార్కుల మూల్యాంకనమునకు సంబంధించిన రికార్డులు, విద్యార్థుల నోటుబుక్స్‌లను పరిశీలించి తగు సూచనలు, సలహాలను పరిశీలన బృందం ప్రధానోపాధ్యాయులు బాలసంకుల జితేందర్ రావు అందించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోవు పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించుటకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ కల్పన,తనిఖీ బృందం సభ్యులు మెట్ట మహేష్, ఈగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కెసిఆర్ క్రికెట్ కప్ విజేత గంగాపూర్



### రన్నరప్‌గా ఎర్రవల్లి జట్టు
### క్రీడల్లో గెలుపోటములు సహజం
### ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి

మార్కుక్ : వాస్తవం

క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి విజయానికి మెట్టు వంటిదని ఎమ్మెల్సీ డా.యాదవ రెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రం మార్కుక్‌లో గత వారం రోజులుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కెసిఆర్ కప్ మండల స్థాయి క్రికెట్ పోటీల ఫైనల్ మ్యాచ్ మంగళవారం ఉత్కంఠభరితంగా సాగింది.తుదిపోరులో గంగాపూర్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలవగా, ఎర్రవల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, క్రీడాభిమానులు తరలివచ్చారు. ప్రతి బౌండరీ, ప్రతి వికెట్‌కు ప్రేక్షకులు కేరింతలతో మైదానాన్ని మార్మోగించారు.విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండల టిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రైజ్ మనీ, ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ని యువకుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి మండల స్థాయి పోటీలు కీలకమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలోమండల బీఆర్ఎస్ అధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు జెడ్పిటిసి రామచంద్రం, పాండు గౌడ్, మంద బాల్ రెడ్డి, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం కోఆర్డినేటర్ దేవి రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మేకల కనకయ్య, మాజీ సర్పంచ్ భాస్కర్, ఆయా గ్రామాల సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు క్రీడాకారు లు తదితరులు ఉన్నారు. విజేత గంగాపూర్ జట్టుకు అభినందనలు తెలిపారు,

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక కేసీఆర్



చిగురుమామిడి : వాస్తవం

తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని బిఆర్ఎస్ నాయకులుఅన్నారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా నవాబుపేట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల కాలం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాటం చేశారని ఆ పోరాటాల స్ఫూర్తితో తెలంగాణ ప్రజలు సంఘటితమై తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం చేశారని ఆ పోరాట ఫలితంతోనే రాష్ట్రం సాధించుకొని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,ప్రగతిని సాధిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కూతురు శరభందర్ రెడ్డి,అనుమాన్ల సత్యనారాయణ,వార్డు మెంబర్ పోతరవేణి ఆగయ్య,దామ సదానందం,దురిశెట్టి రమేష్,పిల్లి రమేష్,బత్తిని రాజు,నాంపల్లి వెంకటేశం,మర్రి సదయ్య బోయిని సంపతి,దామ శ్రీనివాస్,పోతరవేణి అనిల్ కుమార్,వరుకోలు శ్రీనివాస్,కంది కృష్ణ,ఎర్రోజ్ సదానందం,పిల్లి యాదగిరి,తంగళ్ళపల్లి మహేష్,బోయిని లక్ష్మయ్య,కంది అంజయ్య,వరుకోలు తిరుపతి,కాశవేణి కనకయ్య,మహిళా కార్యకర్తలు బత్తిని రాజవ్వ, కుమ్మం రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



### మండలంలోని 16 గ్రామాల్లో కేక్ కటింగ్‌స్వీట్ల పంపిణీ

మార్కుక్ : వాస్తవం

–మండల కేంద్రమైన మర్కుక్ తోపాటు 15 గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాయి. మంగళవారం ఆయన దత్తత గ్రామమైన ఎర్రవల్లిలో గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా హనుమండ్లకు, చంద్రం, చేబర్తి, గంగాపూర్, యూసుఫ్ ఖాన్‌పల్లి, అంగడికిష్టాపూర్, గణేష్‌పల్లి, పాతూర్, ఇప్పలగూడెం, నరసన్నపేట, దామరకుంట, కాశిరెడ్డిపల్లి, కర్కపట్ల, భవనందాపూర్, శివారి వెంకటాపూర్ తదితర గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కొన్నిచోట్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు.సర్పంచులు కొండల్ రెడ్డి, శ్యామల ప్రవీణ్, రామ్ రాజు,రాణి మల్లేశం,సత్తమ్మ రమేష్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి కేసీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని జన్మదినాన్ని పండుగలా జరుపుకున్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190





### ఘనంగా తెలంగాణ రాష్ట్ర
## తొలి ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



వాస్తవం : ముప్కాల్

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం రోజు ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జాతిపితగా అభివర్ణించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా రాష్టానికి అందించిన సేవలను గుర్తుచేశారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 12 వార్డులో సమస్యలపై ఆరా తీస్తున్న
## కౌన్సిలర్ నజ్మాఅమిర్
### సన్మానించిన వార్డు సభ్యులు



వాస్తవం : చెన్నూరు ఆర్ సి

మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థి నజ్మా అమిర్ అధిక మెజారిటీ తో విజయం సాధించారు వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపాలిటీలో 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాదించారు.కౌన్సలర్‌గా ప్రమాణ స్వీకరించిన వెంటనే 12 వ వార్డులో సమస్యలపై దృశ్య వార్డు ల్లో తిరుగుతూ.సమస్యలు తెలుసుకుంటున్న 12 వ వార్డు కౌన్సిలర్ నజ్మా అమిర్ గెలుపులో వెంట్ట ఉన్న మీకు అందు బాటులో ఉంట్టూ మీ సమస్యని నా సమస్య గా ముందు ఉండి చేపిస్తా అని మాట ఇస్తూ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే వార్డు లో తిరుగుతూ కృతజ్ఞతలు చెప్పారు ,మెజారిటీ లో 12వ వార్డు నజ్మా అమీర్ మాజీ మున్సిపాల్ కోఆప్షన్ నెంబర్ కోడలు గెలవడం విశేషం వార్డు సభ్యులు అయినా మాసాని మధునయ్య,మాసాని రామేష్, మసాని శ్రీను శాలువాతో సన్మానించారు.

### బిఆర్ఎస్ పట్టణ పార్టీ శాఖ ఆధ్వర్యంలో
## కేసీఆర్ జన్మదిన వేడుకలు
### భీమేశ్వర ఆలయంలో కోడెమొక్కు
### తెలంగాణ చౌకులో కేక్ కట్, సంబరాలు

వాస్తవం : వేములవాడ



తెలంగాణ జాతిపిత తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన వేడుకలను వే ములవాడ పట్టణంలో ఎతీం పట్టణ పార్టీ శాఖ ఆధ్వ ర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముం దుగా పార్టీ శ్రేణులు అందరు కలిసి భీమేశ్వ రాలయంలో కోడెమొక్కును చెల్లించుకొని నిండు నూరేళ్ళు ఆయు రారోగ్యాలతో కేసీఆర్ ఉండాలని భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ చౌక్లో పార్టీ శ్రేణులు అందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జై కేసీఆర్ జై జై కేసీఆర్.లాంగ్ లీవ్ కేసీఆర్.. అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ తెలంగాణ చౌకులో గులాబీ సంబరాన్ని నింపారు.

# జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

వాస్తవం: సిరిసిల్ల



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపెట్టిన రెండో ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025–26 సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం సిరిసిల్లలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో చొప్ప దండి, మానకొండూరు, సిరిసిల్ల, వేములవాడ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గం నుండి గెలుపొందిన, సెలెక్ట్ అయిన క్రీడాకారులు, బాల బాలికలు ఫుట్ బాల్, సాఫ్ట్ బాల్, హ్యాండ్ బాల్,నెట్ బాల్,బాస్కెట్ బాల్ వాలీబాల్,కబడ్డీ,కోకో,బాక్సింగ్,కిక్ బాక్సింగ్,కరాటే మొదలగు జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. ఈనెల 17, 18, 19 తేదీల్లో క్రీడ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల ఆర్ డిఓ సిహెచ్ వెంకటేశ్వర్లు, సిరిసిల్ల తహశీల్దార్ మహేష్, సిరిసిల్ల మండల విద్యాధికారి రఘుపతి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ ఏన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఘనంగా తెలంగాణ బాపు

# మాజీ సీఎం కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు

### శేరిలింగంపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహణ

వాస్తవం : శేరిలింగంపల్లి




తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72వ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ నాయకత్వంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుల సమక్షంలో మస్జిద్ బండ కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని, మైదానంలో పచ్చిగడ్డిపై భారీ 72 అడుగుల కేసీఆర్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించారు. ఈ దృశ్యం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ శతాయుష్మాన్ భవతో వందేళ్ల ఆరోగ్యంగా ఉండి తెలంగాణ ప్రజలకు మార్గదర్శకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, రోజా, వాలా హరీష్ రావు, మాదాపూర్ డివిజన్ ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్, గోపరాజు శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, కొండాపూర్ డివిజన్ ఇంచార్జీ అల్లాఉద్దీన్ పటేల్, కిరణ్, క్రాంతి కిరణ్, సుబ్బరాజు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రాంకిషన్ గౌడ్, విజయ్ రెడ్డి, కె.ఎన్. రాములు, కొండాపూర్ డివిజన్ సంతోష్, బీఆర్ఎస్వీ రాజు, నరేందర్, కొండల్ రెడ్డి, శివ రాజ్, మజీద్, ముజీబ్, సంతోష్ నాయుడు, ఈశ్వర్ గౌడ్, బాలా గౌడ్, రవిసాగర్, అశోక్ సాగర్, చారి, జైపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, తదితరులతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్ తెలంగాణ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మహానాయకుడు కేసీఆర్ అని రవియాదవ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ శ్రేణుల కృషి ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని నాయకులు ధీమాను వ్యక్తం చేశారు.

### జోగిపేట ఏరియా ఆసుపత్రిని

# తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ షరీఫ్

వాస్తవం : అందోల్



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకుమంగళవారం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రిని డి సి హెచ్ ఎస్ డాక్టర్ షరీఫ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన ఆస్పత్రిలోని అన్ని వార్డుల్లో కలియ తిరిగి రోగులతో నేరుగా వారి సమస్యలను అడిగగా పేషెంట్ కు బెడ్ పైన రెస్ట్ గా ఉండేందుకు వీల్ బెడ్స్ ..రోగులకు వెస్ట్రన్ బాత్రూం కావాలి అని చెప్పడంతో ఆ అధికారి ఆ సమస్య కూడా తీరుస్తామని హామీ ఇచ్చారు..అలాగే అంబులెన్స్ సౌకర్యం గురించి రోగులను అడగగా.. 108 మాత్రమే ఉచితంగా సేవ చేస్తుందిఆ సుపత్రిలో ఉండే అంబులెన్స్ కు మాత్రం వెయ్యి రూపాయల డీజిల్ 200 బత్త ఇవ్వాలి అని వారు నేరుగా జిల్లా అధికారికి వెల్లడించారు.వెంటనే ఆ డ్రైవర్ను పిలిపించిన డిసి హెచ్ఎస్ డబ్బులు వసూలు చేయడం ఏమిటి అని అడగగా.. ఇప్పుడు కొత్తగా కాదు సార్ గత 25 ఏళ్లుగా వసూలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ ఆస్పత్రిలో మొత్తంగా 31 మంది డాక్టర్లు అవసరం ఉంది.. కానీ ప్రస్తుతానికి 20 పోస్టులు ఖాళీ ఉన్నాయి.. కొందరిని ఆసుపత్రులలో నుండి సర్దుబాటు చేస్తూ 23 మందిని కేటాయించామని ఆయన అన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టిలో కూడా ఉంది.. కలెక్టర్కు కూడా నివేదిక సమర్పిస్తామని అన్నారు.

### గ్రామాల అభివృద్ధిలో

# వార్డు సభ్యుల పాత్ర కీలకం



వాస్తవం : దౌల్తాబాద్

గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని దౌల్తాబాద్ ఎంపీడీవో సయ్యద్ గఫూర్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలంలోని దొమ్మాట రైతు వేదికలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను ట్రైనర్స్ రవీందర్ రెడ్డి, ఎండీ గౌస్, వినోద్, హర్షద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధి పనుల నిర్వహణ, గ్రామ సభల నిర్వహణ విధానం, ప్రభుత్వ పథకాల అమలు, నిధుల సక్రమ వినియోగం, పారదర్శక పాలన వంటి అంశాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో శుభ్రత, పన్నుల వసూళ్లు, తాగునీటి సరఫరా,వీధిదీపాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా వార్డు సభ్యులు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### దౌల్తాబాద్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



వాస్తవం : దౌల్తాబాద్

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా యువజన నాయకుడు సయ్యద్ ఖలీలుద్దీన్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేసీఆర్ నాయకత్వం రాష్ట్రానికి అత్యంత అవసరమని, ఆయన ఆశయాలు, సంక్షేమ విధానాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ఆయన బాటలోనే నడుచుకుంటూ ప్రజల సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ అధ్యక్షుడు నరసింహారెడ్డి, నాయకులు మాదంశెట్టి నరేష్, సయ్యద్ సిద్దిక్, నాగరాజు, నరేష్, మణికంఠ, వంశీ, పవన్ కళ్యాణ్, నవీన్ యాదవ్, రాజు, చందర్ తదితరులు పాల్గొన్నారు.




# అత్తాపూర్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వాస్తవం : రాజేంద్రనగర్



అత్తాపూర్ సర్కిల్ హైదర్గూడాలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మంగళవారం హైదర్గూడా పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు చెట్టిగారి నరేందర్రావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, వనం శ్రీరామ్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి నరేంద్రరావు కేక్ కట్ చేసిన అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే జరిగిందన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లింగ్ అజయ్ కుమార్, శ్రీ వర్ధన్ రెడ్డి, కృష్ణారావు, రాంబాబు, సుమలత, గిరి, మధు, నగేష్, హరీష్, ప్రీతం, సదా, ఉదయ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

వాస్తవం : హుస్నాబాద్




హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భవిష్యత్తులో రాబోయే పోటీ పరీక్షలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని కరీంనగర్‌లో గల ప్రముఖ ఏసి రెడ్డి కోచింగ్ సెంటర్ వారు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు వైస్ ప్రిన్సిపల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిల్ అధ్యక్షత వహించగా, ఏ సి రెడ్డి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జె.అంజయ్య చారి, ఫ్యాకల్టీ మెంబర్స్ జి. హరికాంత్, మహేష్ కుమార్ లు భవిష్యత్తులో రాబోయే పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, వీటిలో ఉన్న మెలకువల గురించి, పరీక్షల విధివిధానాల గురించి చక్కగా వివరించారు. విద్యార్థులంతా ఒకసారి ప్రయత్నించి, ఓటమిపాలైతే నిరాశకు గురికాకుండా పట్టుదలతో ప్రయత్నిస్తేనే ఏదైనా సాధ్యమవుతుందని డైరెక్టర్ ఏసి రెడ్డి తెలిపారు. కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ఆసక్తితో ఈ కార్యక్రమంలో అంశాలను విని తెలుసుకున్నారు. పోటీ పరీక్షల సెల్ కన్వీనర్ డా.వి .చంద్రమౌళి మాట్లాడుతూ.... విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కళాశాలలోని పోటీ పరీక్షల సెల్ ను ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఉపయోగించుకోవాలని కోరారు. విద్యార్థులు భవిష్యత్తులో సుస్థిర స్థానాన్ని పొందడానికి కావలసినటువంటి మెలకువలను అభ్యసించినందుకు హుస్నాబాద్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అభినందనలు తెలియజేశారు

# ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
హాజరైన జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణ పై జిల్లాల కలెక్టర్ లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా,రాజన్న సిరిసిల్లజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారుల ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేయాలని సూచించారు. ఫామ్ 6, 6 ఏ, 7, 8 పెండింగ్ లో పెట్టవద్దని ఆదేశించారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వేగంగా పూర్తిచేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్ డి ఓ కార్యాలయం డీఏఓ ఉమారాణి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్,ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్, పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదిన సందర్భంగా పీహెచ్‌సీలో రోగులకు పండ్ల పంపిణీ

వాస్తవం : దౌల్తాబాద్




తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షురాలు వీరమ్మ స్వాతి స్వామి పాల్గొని రోగులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ స్థానంలో కేసీఆర్ పోరాట స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు.రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో కేసీఆర్ నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మద్నూర్ మండలంలోలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

మద్నూర్ మండలంలోని ఆయా గ్రామం నుంచి బన్సీ పటేల్ ఆధ్వర్యంలో మరియు కృష్ణ పటేల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్న నాయకులు





వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని మంగళవారం రోజున తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జన్మదినశీ సందర్భంగా గాంధీ చౌక్ వద్ద పెద్ద ఎత్తున కేక్ కట్ చేస్తూ జై కేసీఆర్ జై తెలంగాణ అంటూ నినాదాలు చేయడం జరిగింది మరియు అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేస్తూ వేడుకను జరుపుకోవడం జరిగింది. మద్నూర్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన త్యాగాలు పోరాటాలు ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు స్మరించున్నాము ఆయన తెలంగాణ అభివృద్ధి దిశగా చూపిన మార్గం ఎప్పటికీ ప్రజల స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మద్నూర్ మండలాధ్యక్షుడు మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, నూతనంగా ఎన్నికైన బి ఆర్ ఎస్ వార్డ్ సభ్యులు, పెద్ద ఎత్తున ఆయా గ్రామం నుంచి నాయకులు గులాబీ శ్రేణులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు



వాస్తవం: సిరిసిల్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖఆధ్వర్యంలో ప్రత్యేకంగా దివ్యాంగ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఆటల పోటీలను నిర్వహించారు. ఈ రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు. హైదరాబాద్ లో మంగళవారం నిర్వహిస్తున్న దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలకు ప్రశంస పత్రాలు అందించారు.ఈ కార్యక్రమములో జిల్లా సమన్వయకర్త పి సతీష్ కుమార్, రిసోర్స్ పర్సన్ లు జి కళ్యాణి, పి రేణుక, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.




# రుజువుకాని నిందలు రాస్తే జైలుకే

## నింద వేరు..సద్విమర్శ వేరు



కే.ఆర్ 'శైలి' పాత్రికేయ పాఠశాల
పాఠం 18.02.2026

తన పరువు తీసిన పత్రికా విలేకరిపై పౌరుడు పరువు నష్టం దావా వేయవచ్చు.తీవ్రమైన విమర్శలుంటే క్రిమినల్ కేసు కూడా నడపవచ్చు.ఇండియన్ పీనల్ కోడ్ ఐపిసిలోని 499, 500 సెక్షన్‌ల ప్రకారం ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోవచ్చు.జైలు శిక్ష, జరిమానా విధించవచ్చు.

### పరువు నష్టం అంటే..

సమర్థించడానికి వీలులేని తప్పుడు నిందలతో పరువు తీయడాన్ని పరువు నష్టం అంటారు. పౌరుడి హోదాని తగ్గించి, కించపరిచి, అందరిలో నవ్వుల పాలు చేసి, హేళనకు, వ్యతిరేకతకు, శత్రు భావానికి గురిచేసి, అతని వృత్తి వ్యాపారాల్లో నష్టం కలిగించే రచనను పరువు నష్టం రచనగా పరిగణిస్తారు. నోటిమాటతో నిందించడాన్ని 'శ్లాండర్' అని, రాత పూర్వకంగా లేదా అచ్చు రూపంలో నిందించడాన్ని 'లిబెల్' అంటారు. ఈ రెండింటిని క్రిమినల్ పరువు నష్టం నేరాలుగానే భారతీయ శిక్షా స్మృతి పరిగణించింది. పత్రికల్లో రాయడం అంటే లక్షలాది ప్రతుల ద్వారా అందరికి తమ రచనలు చేరవేయడమనే అర్థం. కావున ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. తప్పుడు నేరారోపణలు చేయడం, నిందించడం పరువు నష్టం కల్గించడానికి ఉదాహరణలు. దీన్ని అపకీర్తి, పరువు నష్టం, అప్రతిష్ట అని అంటారు. సమాజంలో ఏహ్యతకు, అవహేళనకు గురిచేసి అతను చెడ్డ వ్యక్తి అని భావించేందుకు అవకాశం కలిగించి, అతని హోదాలో, వృత్తి వ్యాపారాల్లో నష్టం కల్గించే విధంగా చెడు నడతను, దుర్లక్షణాలను ఆపాదించే ప్రకటనలు, ప్రచారాలు చేయడం పరువు నష్టానికి మరికొన్ని ఉదాహరణలు. ఈ విధంగా పరువు తీస్తే సివిల్ కోర్టుల్లో దావా వేయవచ్చు. క్రిమినల్ కోర్టులో ఫిర్యాదు చేయవచ్చు. ప్రత్యక్షంగాని పరోక్షంగా కానీ పరువు తీసే వార్తలు రాయవచ్చు.పైకి అమాయకంగా కనిపించే పదాల వెనక నింద దాగి ఉంచే రచనలను ఇంగ్లీషులో 'ఇన్యుయెండో' అంటారు. అతను సాక్షాత్తు హరిశ్చంద్రుడు అంటే దానికి వ్యతిరేకార్థం వస్తుంది. పరోక్షంగా కూడా పరువు తీసే హక్కు ఎవరికీ లేదు. పరువు తీసే రచనలు ప్రచురించిన తర్వాత కూడా పత్రికలకు కొన్ని రక్షణలు ఉంటాయి..నిజం చెప్పడం వల్ల ఎవరికైనా పరువు నష్టం జరిగితే అది తప్పు కాదు. నిజం పూర్తి రక్షణ ఇస్తుంది. హత్య చేసిన వాడిని హంతకుడు అనడంలో తప్పులేదు.

ప్రజలకు మేలు చేసే నిజాలు కొందరి పరువు తీసేవే అయినా నష్టం లేదు. వ్యాపారవేత్త దివాలా తీశాడని రాయడం తీవ్రస్థాయిలో పరువు నష్టం కలిగించే రచన అవుతుంది. అయితే ఇలాంటి సందర్భాలలో సదరు వ్యాపారవేత్త తనకు ఆస్తుల కన్నా అప్పులు ఎక్కువగా ఉన్నాయంటూ కోర్టులో దరఖాస్తు ఇన్‌సాల్వెంట్ పిటిషన్(ఐపి) పెట్టుకుంటే దివాలా తీశాడని అనడానికి అంతకన్నా రుజువు అవసరం లేదు.ఈ నిజం రాయడం అతని పరువు తీసినట్లు కాదు. భహిరంగ సభలో ఎవరినైనా తిడుతూ ప్రసంగించడం పరువు నష్టం కిందకే వస్తుంది. ఇలాంటి ప్రసంగాలపై వార్తలు రాసినప్పుడు విలేకరులు జాగ్రత్తగా రిపోర్టు చేయాలి. పరుష పదజాలంతో ఆయన ప్రసంగం సాగిందని వదిలే యడం మంచిది. ఆ తిట్లన్నీ పత్రికలకు ఎక్కిస్తే పరువు నష్టం కలిగించే పదాలకు అనవసర ప్రచురణ, ప్రాచుర్యం కల్పించి తప్పు చేసినట్లవు తుంది. విలేకరి నేతల తిట్లను రాసి పత్రికలో ప్రచురిస్తే తిట్టిన వ్యక్తితోపాటు, పరువు నష్టానికి పాల్పడినందుకు విలేకరి కూడా పరిహారం చెల్లించాల్సిందే.దురదృష్టవశాత్తు నేడు అగ్రశ్రేణి పత్రికలుగా చెప్పుకుంటున్న చాలా పత్రికలు కనీసం జర్నలిజం కట్టుబాట్లను పాటించడంలేదు. సీఎం ప్రతిపక్ష నేతలను అనరాని మాటలతో బూతుల పర్వం విప్పితే అదే భాషతో తాటికాయంత శీర్షికలతో ఆ బూతులను యథాతథంగా ప్రచురిస్తున్నారు.ఇటీవల ఓ ఎంపీ కేటీఆర్‌ని డ్రగ్ విషయంపై విమర్శిస్తే యథాతథంగా ఆ వార్తని ఓ పత్రిక ప్రచురించిన విషయం తెల్సిందే.ఈ వ్యవహారంలో కేటీఆర్ సదరు పత్రికకు పరువు నష్టం నోటీసులు పంపించిన విషయం తెల్సిందే. అదేవిధంగా ముఖ్యమంత్రిని కూడా ప్రతిపక్ష నేతలు రాయగూడని భాషలో తిట్లదండకాలు అందుకునే సందర్భంలో పత్రికలు ఆ తిట్లదండకాలను కనీసం ఎడిట్ చేయకుండా అలానే ప్రచురిస్తున్న విషయం ఆందోళన కల్గిస్తోంది.ఇక గ్రామంలో పుకార్లు వ్యాపించాయంటూ పుకార్ల పేరిట నిందలను రాయడం న్యాయం కాదు. పుకారు ఉన్న మాట వాస్తవమే అయినా పుకారులో ఉన్న నింద నిజం కాదు కనుక విలేకరి తప్పుచేసినట్లే అవుతుంది. 'పుల్లయ్యను వెంకటరావు కొట్టి చంపాడు అని సుబ్బయ్య చెప్పాడు' అని వార్త రాసినప్పుడు సుబ్బయ్య ఆ మాట చెప్పినాడని రుజువు చేసినంత మాత్రాన సరిపోదు. నిజంగా పుల్లయ్యను వెంకట రావు కొట్టాడా? లేదా? అన్నది రుజువు చేయాల్సి ఉంటుంది. వెంకటరావు కొట్టలేదని తేలిన పక్షంలో సుబ్బయ్యతోపాటు విలేకరి కూడా నేరం చేసినట్లు అవుతుంది. విలేకరుల సమావేశానికి కూడా ఇది వర్తిస్తుంది. విలేకరుల సమావేశంలో ఫలానా మాటలు చెప్పాడని రుజువు చేస్తే సరిపోదు. ఆ మాటల్లో ఉన్న నిందలు నిజాలా? కాదా? అన్నది ముఖ్యం. సర్పంచ్ 50 వేలు సంపాదించాడు అనే మాట రుజువు కావాలి కానీ ఉప సర్పంచ్ అన్నాడని రుజువైతే సరిపోదు. సర్పంచ్ నిర్దోషి అని రుజువైన పక్షంలో ఉప సర్పంచ్‌తోపాటు ఆయచ చెప్పిన మాటలను ప్రచురించిన పత్రికలు, వాటి సంపాదకులు, ప్రచురణ కర్తలు, విలేకరులు కూడా బాధ్యులవుతారు. విలేకరి తప్పుడు రాత రాయడం వల్ల తాను ఒక్కడు కాదు, సంపాదకుడు, పబ్లిషర్, ప్రింటర్ కూడా బాధ్యుడవుతాడు.

### సద్విమర్శ చేయవచ్చు

సద్విమర్శ, సమంజసమైన వ్యాఖ్య చేసే హక్కు విలేకరులకు ఉంది. మంచి ఉద్దేశంతో విమర్శించే రచనలకు కూడా ఆస్కారం లేకపోతే మంచీ చెడు వివరించే వారుండరు. ప్రభుత్వ అధికారులు కానీ, ప్రైవేటు సంస్థలు కానీ , రాజకీయ నాయకుల పనుల మంచీ చెడులను విశ్లేషించడం ప్రజలకు తెలియజేయడం విలేకరుల బాధ్యత. కొన్ని సార్లు నిశితంగా విమర్శించడం వల్ల బాధ్యులైన వారి పరువు పోతుంది. కానీ అది సద్విమర్శ అయినప్పుడు నేరం కాదు. నష్టపరిహారం ఇచ్చే పని ఉండదు. అయితే ఎవరినైనా విమర్శించే ముందు వ్యక్తిగతంగా నిందలు చేయకుండా వారు ప్రజలకు సంబంధించిన వ్యవహారాలను విశ్లేషించవల్సి ఉంటుంది.అప్పుడే ఫెయిర్ కామెంట్ ( సద్విమర్శ) అవుతుంది. విమర్శించడం స్వేచ్ఛలో భాగమైతే నిందించడం నేరమవుతుంది. ద్వేషంతో చేసే రచన కువిమర్శ అవుతుంది. సదుద్దేశంతో చేసే విమర్శ సద్విమర్శ అవుతుంది.

ఉదాహరణకు..' సర్పంచ్ పదవికి నారాయణ అనర్హుడు..అతను నిజానికి చప్రాసీ పదవికి కూడా పనికి రాడు.ఇదివరకు ఇతను బడిలో పనిచేసేటప్పుడు చాక్‌పీస్‌లు, డస్టర్లు దొంగతనం చేశాడు. ఇటువంటి దొంగలు సర్పంచ్‌లు అయితే ఊళ్లు దోచుకుంటారు' ఇందులో ఉన్నది సద్విమర్శ కాదు. కువిమర్శ. నింద,నేరారోపణ ఉంది. చప్రాసీ పనికి కూడా పనికి రాడనడం ద్వేషాన్ని సూచిస్తోంది. చాక్‌పీస్‌లు,డస్టర్లు దొంగతనం రుజువు కాకపోతే క్రిమినల్ నేరమవుతుంది.ఆ దొంగతనం మాట నిజమే అయినా దాని చుట్టూ చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదు. కుంభకోణాల ఆరోపణలు, ప్రజాధనం దుర్వినియోగం, టెండర్ల అక్రమాలు, లంచగొండితనం, అక్రమ సంబంధాల ఆరోపణల గురించి రాసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి. అన్ని వివరాలు, ఆధారాలు ఉన్నా సరే..నేరం రుజువైందనే ధోరణిలో వ్యాఖ్యానాలు చేయకూడదు. సాక్ష్యాలను ప్రజల ముందుంచి, తీర్పు పాఠకులకే వదిలేయాలి.ఈ పత్రాల్లో వెల్లడైన అక్రమాలు కాక ఆయన మరెన్నో అక్రమాలు చేశాడని అనుకుంటున్నారు అంటూ రాస్తే విలేకరి తన ముందున్న సాక్ష్యాధారాల పరిధిని దాటి వ్యాఖ్యానించినట్లే అవుతుంది. ఈ సాక్ష్యాలన్నీ నిజమే అయినా ఇతర అక్రమాలు రుజువయ్యే అవకాశమే లేదు. ఫలానా వ్యక్తి సభ్యసమాజానికి సిగ్గుచేటు, మానవజాతికి కళంకం వంటి వ్యాఖ్యలు తీవ్రమైన నిందలు.అవి రుజువయ్యే అవకాశం లేదు. వ్యక్తిగత విషయాలు, కుటుంబ విషయాల ఆధారంగా వార్తలు రాయడం సమంజసం కాదు.


మానసాని కృష్ణారెడ్డి
9618616110
8074124190


నోట్ : పాత్రికేయ పాఠశాలలో పరోక్ష తరగతుల ద్వారా పాత్రికేయులకు శిక్షణ కోర్సులు ఉన్నాయి. వివరాలకు సంపద్రించండి.8074124190






# అంతర్జాతీయ వేదికపై భారత పతాకం రెపరెపలు

**అబుదాబిలో ఓపెన్ మాస్టర్స్ క్రీడల్లో రెండు బంగారు పతకాలు**

**3000 మీటర్లు, 1500 మీటర్ల పరుగుల్లో సత్తా చాటిన డాక్టర్ కొలన్ జగజ్జీవన్ రెడ్డి**

**వాస్తవం : శేరిలింగంపల్లి:** ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న ప్రతిష్ఠాత్మక క్రీడా పోటీల్లో నిలబడటం ఒక్కటే పెద్ద సవాలు కాగా, అందులోనే రెండు విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించడం అరుదైన ఘనతగా నిలుస్తోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబిలో ఎమిరేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ మాస్టర్స్ గేమ్స్–2026లో భారతదేశానికి చెందిన అంతర్జాతీయ అథ్లెట్ డాక్టర్ కొలన్ జగజ్జీవన్ రెడ్డి 3000 మీటర్లు, 1500 మీటర్ల పరుగు పందాల్లో మొదటి స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. ఫిబ్రవరి 6న ప్రారంభమైన ఈ క్రీడా మహోత్సవంలో 148 దేశాలకు చెందిన సుమారు 27 వేల మంది క్రీడాకారులు పాల్గొనగా, తీవ్ర పోటీ మధ్య ఆయన ప్రదర్శించిన పట్టుదల, స్థైర్యం ప్రత్యేకంగా నిలిచింది.


గత విజయాల జాడలోనే కొత్త రికార్డు: ఇప్పటికే 2024లో అమెరికాలో జరిగిన అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించిన ఆయన, అదే ఆత్మవిశ్వాసంతో అబుదాబి వేదికపై మరోసారి ప్రతిభ చాటుతూ దేశానికి కీర్తి తీసుకువచ్చారు. ౖ దేశ గౌరవమే లక్ష్యం: భారత పతాకం ఎగురవేయడం ప్రతి క్రీడాకారుడి కల కాగా, స్వర్ణ



పతకాలతో దేశానికి గౌరవం తేవడం గర్వకారణమని డాక్టర్ జగజ్జీవన్ రెడ్డి పేర్కొన్నారు; రాబోయే రోజుల్లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి దేశ ప్రతిష్ఠను మరింత పెంచాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

# మామిడిగట్టులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు

**వాస్తవం, మందమర్రి ఫిబ్రవరి 17:**



మండలంలోని మామిడిగట్టు గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ ను గ్రామ సర్పంచ్ సుంకరి దివ్య – సతీష్ ప్రారంభించారు. మంగళవారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా బిగించిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ లోని బల్బులు కాలిపోవడంతో గ్రామంలో రాత్రి వేళ వీధిదీపాలు పనిచేయక చిమ్మ చీకటి నెలకొంటుందని, తద్వారా గ్రామస్తులు ఇళ్ల నుండి బయటకు వెళ్ళలేని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల ఇబ్బందులను తొలగించేం దుకు సెంట్రల్ లైటింగ్ లో పాడైన బల్బుల స్థానంలో నూతన బల్బులను ఏర్పా టు చేసి సెంట్రల్ లైటింగ్ ను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**వాస్తవం : అడ్డగూడూరు :**



బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. పదవులను తృణ ప్రాయంగా త్యజించి, ఆమరణ నిరాహార దీక్ష చేసి, చావు నోటి వరకు వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుం దని కొనియాడారు. కేసీఆర్ ఆధ్వ ర్యంలో రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, అడ్డగూడూరు సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్, ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్,బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి, ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి, నాయకులు కడారి సైదులు, ఆంతోని,ఎలంధర్,వెంకట్ రెడ్డి, గుడెపు పరమేష్, పయ్యావుల రమేష్, రామకృష్ణ, పరశురాములు, దావీద్, మాజీ సర్పంచులు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్‌లను

# సన్మానించిన ఆత్మ కమిటీ చైర్మన్

**వాస్తవం : మరిపెడ :**



మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా కాలం సునీత రవీందర్ రెడ్డిలను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్ ,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవ రావులు పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు.ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మరిపెడ మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శవంతమైన మున్సిపాల్టీగా తీర్చిదిద్దాలని, పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో ముందంజలో ఉండి, నిజాయితీతో కూడిన, పారదర్శకమైన పాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాపని బిక్షమయ్య రవి, రవి ప్రతాపను పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ముస్త్యాల గ్రామ సర్పంచ్**
**సుంకరి మహేందర్**

**వాస్తవం : గోదావరిఖని**



గ్రామ ప్రజల సమస్యలను సమయానుసారం పరిష్కరించడం నా ప్రధాన కర్తవ్యమని ముస్త్యాల గ్రామ సర్పంచ్ సుంకర మహేందర్ అన్నారు. ముస్త్యాల గ్రామంలో రైతులు పంట పొలాలకు నీళ్లు రాక ఎదుర్కొంటున్న సమస్యను ఆర్ జీ.వన్ జి.ఎం లలిత్ కుమార్‌ను కలిసి సమస్య చెప్పడంతో జి.ఎం వెంటనే స్పందించి పెద్ద మోటర్ ద్వారా నల్ల చెరువులోకి నీళ్లను మళ్లించారు ముస్త్యాల గ్రామా రైతులు వారి సమస్య చెప్పడంతో వెంటనే స్పందించిన జిఎంకు అలాగే ముత్యాల గ్రామ సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్విజ్ పోటీలు



**వాస్తవం: చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చందుర్తి, సనుగుల, నర్సింగాపూర్, మరిగడ్డ, తిమ్మాపూర్, కిష్టంపేట, బండపల్లి గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల3,4,5 తరగతుల పాఠ్యాంశాల ఆధారంగా మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలలో విజేతలుగా ప్రథమ స్థానంలో బండపల్లి, ద్వితీయ స్థానంలో తిమ్మాపూర్, తృతీయ స్థానంలో జోగాపూర్, మర్రిగడ్డ ఎస్సీ కాలనీ, నర్సింగాపూర్ ఎస్సీ కాలనీ, కిష్టంపేట, చందుర్తి పాఠశాలలు బహుమతులు పొందాయి.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఓరుగంటి వినయ కుమార్ మాట్లాడుతూ ...పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని విజ్ఞాన కుతూహలాన్ని పెంపొందించడానికి పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి క్విజ్ పోటీలు ఎంతో అవసరమని అన్నారు. అనంతరం విజేతలకు రేగొండ సత్యనారాయణ, సందరగిరి మల్లేశం, తక్కల్లపల్లి లచ్చిరెడ్డి, మండల విద్యాధికారి ఓరుగంటి వినయ కుమార్ ల చేతుల మీదుగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్కూరి ముఖేష్, జలందర్ రెడ్డి, గడప రఘుపతిరావు, ఎడ్ల కిషన్, కర్ర శ్రీదర్, నరేష్, లింగయ్య, శ్రీనివాస్, లచ్చయ్య, శ్రీలత, సుజాత, భాగ్యలక్ష్మి, కనుకయ్య పాల్గొన్నారు.

# ఎడ్ల కాడి సూర్యం ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వాస్తవం: రాజేంద్రనగర్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అరాంఘర్ చౌరస్తా జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద సీనియర్ ఉద్యమకారుడు బిఆర్ఎస్ నాయకులు ఎడ్లకాడి సూర్యం, పోయిల జీవన్దాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కోఆప్షన్ సభ్యులు కొలన్ సుభాష్ రెడ్డి, పలు డివిజన్ల అధ్యక్షులు ఎస్. వెంకటేష్, పోరెడ్డి ధర్మారెడ్డి, వనం శ్రీరామ్ రెడ్డి, నరేందర్ రావు, ఎర్రోళ్ల యాదయ్య, తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమా రెడ్డి, భంగి శ్రీనివాస్, పాశం నరేందర్ రెడ్డి, మహేష్, సుబ్బారావు, దుర్గేష్, రాము యాదవ్, రాజేష్ యాదవ్, చిత్తారి, నవీన్, దేవదాస్, రాజు గౌడ్ పాల్గొన్నారు.



